నేడు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు

● భువనగిరిలో అవార్డు ప్రదానం చేయనున్న కలెక్టర్

భువనగిరి అర్బన్, సెప్టెంబర్ 4 : సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా గురువారం జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించనున్నారు. పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసి టీచర్లను ఘనంగా సన్మానించనున్నారు. ఇక విద్యా శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు అందజేయనున్నారు. కాగా, జిల్లా స్థాయిలో ఎంపికైన ఉపాధ్యాయులు గురువారం మధ్యాహ్నం 2 గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో హాజరు కావాలని డీఈఓ నరసింహ బుధవారం ప్రకటనలో తెలిపారు. జిల్లాస్థాయిలో ఎంపికైన ఉపాధ్యాయులు భువనగిరి మండలం కూనూరు పాఠశాలకు చెందిన డీఎస్.హీర్యా, మోత్కూర్ జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయుడు టి.గోపాల్‌రెడ్డి, తుర్కపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయుడు బి.ఉపేందర్ రావు, భువనగిరి మండలం బొల్లపల్లి పాఠశాలకు చెందిన ఆర్.రామదాసు, బొమ్మలరామారం మండలం మరియాల పాఠశాలకు చెందిన జె.నాగజ్యోతి, బొమ్మలరామారం మండలం చీకటి మామిడి జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన కె.సంతోష్ కుమార్, ఆత్మకూరు(ఎం) మండలం కప్రాయపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన కె.శ్రీధర్ ఎంపిక య్యారు. బొమ్మలరామారం మండలం ప్యారారం పాఠశాలలకు చెందిన ఈ సంధ్య, రాజపేట మండలం జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన పి. శిరోమణి, భువనగిరి మండలం నందనం పాఠశాలకు చెందిన డి.శోభారాణి, చౌటుప్పల్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల చెందిన కె.సత్యనారాయణ,మోటకొండూరు మండలం ముత్తిరెడ్డిగూడెం పాఠశాల కే.నాగరాజు, బొమ్మలరామారం మండలం జలాల్ పూర్ పాఠశాల ఆర్.వీరేశం అవార్డు అదుకోనున్నారు.

బీబీనగర్ మండలం కేంద్రం ఎంపీయూ హెచ్ పాఠశాల ఖాజా రహతుల, ఆలేరు మండలం కొలనుపాక పాఠశాల వి.చంద్రకళ, తుర్కపల్లి మండలం గొల్లగూడెం బి.రమాదేవి, భువనగిరి గంజి హైస్కూల్ ఎన్.చందులాల్, బొమ్మలరామారం మం డలం రాముని తండా శ్రీదేవి, సంస్థాన్ నారాయణ పూర్ మండలం పుట్టపాక ఏ.శ్రీనివాసులు, మండలం మల్లారెడ్డిగూడెం పాఠశాల కే.యాదిరెడ్డి, మోట కొండూరు మండలం మాటూరు పి.రమేశ్, భువనగిరి మండలం బాలంపల్లి పాఠశాల వి.శ్రీనివాసులు, వలిగొండ మండలం సుంకిశాల పాఠశాల ఎండీ.ఆయూత్ అహ్మద్, బొమ్మలరామారం మండలం నాయకునితండా పాఠశాల బి.రమేశ్, ఆలేరు మండలం సాయిగూడెం పాఠశాల ఎం. తిరుపతిరెడ్డి జిల్లాస్థాయి ఎంపికయ్యారు. నేడు జిల్లా కలెక్టర్‌లో నిర్వహించ కార్యక్రమానికి హాజరు కావాలని తెలిపారు.

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన కృష్ణ కౌండిన్యకు సన్మానం

కృష్ణ కౌండిన్యను సన్మానిస్తున్న డిగ్రీ కళాశాల అధ్యాపకులు

రామన్నపేట, సెప్టెంబర్4: విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తున్న డాక్టర్ కృష్ణ కౌండిన్య సేవలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపిక చేసింది. రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు అధ్యాపకుడిగా పని చేస్తున్న కృష్ణ కౌండిన్యను బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపక బృదం, కార్యాలయ సిబ్బంది ఆయనను అభినందిస్తూ శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రహత్‌ఖానం అధ్యాపకులు డాక్టర్ పి. వెంకటేశ్వర్‌రావు, డాక్టర్ లక్ష్మీ నీలిమ, ఎం అనిత, సునీత, మంజుల, కిషన్, బ్రహ్మం, రవీందర్, శ్రీనివాస్, అమరేందర్, ప్రశాంత్, కరుణాకర్, శ్రీదేవి, ఫయాజ్, షరీఫ్ పాల్గొన్నారు.

చెక్‌డ్యామ్‌కు జలకళ

ఆత్మకూరు(ఎం) వరద నీటితో నిండిన చెక్‌డ్యాం

ఆత్మకూరు(ఎం), సెప్టెంబర్ 4: మండల కేంద్రంలోని కొరటికల్–ఆత్మకూరు(ఎం) గ్రామాల మధ్యన గల బిక్కేరువాగుపై రూ.4 కోట్లతో నిర్మించిన చెక్‌డ్యామ్‌లోకి ఇటీవల కురిసిన వర్షంతో పాటు వరద నీటితో నిండి అలుగుపోస్తున్నది. ఇరు గ్రామాల రైతులు, ప్రజలు చెక్‌డ్యామ్ నీటితో నిండడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని బిక్కేరు వాగుపై మరికొన్ని చెక్‌డ్యామ్‌లు నిర్మించాలని కోరుతున్నారు.

మూసీ నదికి భారీగా వరద

వలిగొండలో ఉధృతంగా ప్రవహిస్తున్న మూసీ నది.

వలిగొండ, సెప్టెంబర్ 4 : ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు మూసీ నదికి వరద పోటెత్తడంతో భీమలింగం కత్వా వద్ద సంగెం బొల్లేపల్లి గ్రామాల మధ్య రాకపోకలకు బుధవారం అంతరాయం ఏర్పడింది. సంగెం బొల్లేపల్లి గ్రామాల మధ్య ఉన్న లోలెవల్ వంతెనపై నుంచి మూసీ నది ఉధృతంగా ప్రవహి స్తుండడంతో రెవెన్యూ అధికారులు, పోలీసులు హెచ్చరిక బోర్డులు, బారీకేడ్లు ఏర్పాటు చేసి రాకపోకలను నిలిపివేశారు. మండలంలోని కమ్మగూడెం గ్రామం వద్ద భువనగిరి చిట్యాల ప్రధాన రహదారిపై వరద నీరు ప్రవ హిస్తుండడంతో వాహనాలను నిలిపివేసిన అధికారులు జేసీబీలతో నీటిని తుమ్మలగూడెం చెరువులోకి మళ్లించి వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

INDUSIND BANK
COMMERCIAL VEHICLE FOR SALE
AL3118 IL SUPER 8x2
Haulage 5350 MM (210)
2016 Model TS05UB9729
Deal No. AVK02003D
Cell No. 9959445310
D.No. 797, 1st Floor,
Bharath Reddy Complex
Opp: MRO Office, Main Road
Kodad-508206

CHANGE OF NAME
★I, BOLLA NADENDLA SUPRIYA, W/o. Bolla Sai Kishore, R/o. 11-128/B, Azad Nagar, Nr Master Minds School, Kodad-Mdl, Suryapet-508206.T.S. Changed my Name As NADENDLA SUPRIYA.
NT-334711

PLOT FOR SALE
★హైదరాబాద్‌లో ఫోర్త్ సిటీ... శ్రీశైలం హైవే HMDA, DTCP ప్లాట్లు కలవు. ఇప్పుడు మాత్రమే తక్కువ ధరలో మహేశ్వరం, ముచ్చర్ల... మరో న్యూయార్క్. Cont: 8008091512.
NT-332640

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం 16 K to 18K, ఏజెంట్ కమిషన్ 6K Ph: 9640258899/9640468899.
NT-331758

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యాదాద్రి కార్యాలయం, గ్రా: వర్షిణి, మం: సర్దార్‌నగర్.
సర్దార్‌నగర్ : 9182777626 | సర్దార్‌నగర్ : 9182777635 | దేవరకొండ : 9182777635
పానగల్ : 9182777059 | కొత్తపల్లి : 9182777030 | భువనగిరి : 9182777036
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777100 | హుజూర్‌నగర్ : 9182777038

నెలాఖరుకు అంబేద్కర్ భవన నిర్మాణం పూర్తి చేయాలి

● కలెక్టర్ హనుమంత్ కే.జెండగే ● భువనగిరిలో భవన నిర్మాణ పనుల పరిశీలన

పెండింగ్ పనులను అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ హనుమంతు కే.జెండగే

భువనగిరి అర్బన్, సెప్టెంబర్ 4: ఈ నెల చివరి వరకు అంబేద్కర్ భవన నిర్మాణ పనులను పూర్తి చేయాలని కలెక్టర్ హనుమంత్ కే.జెండగే పంచాయతీరాజ్ ఇంజినీర్లను ఆదేశించారు. భువనగిరి పట్టణ పరిధిలోని సింగన్నగూడెం సమీపంలో నిర్మిస్తున్న అంబేద్కర్ భవనాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్, తలుపులు, కిటీలు, విద్యుత్ పనులు, బ్యూటిఫికేషన్ పనులతో పాటు డ్రైనేజీ సిస్టమ్‌తో పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేసి ఈనెల చివరి వరకు ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని పంచాయతీరాజ్ ఈఈ వెంకటేశ్వర్లను ఆదేశించారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ గిరిధర్, మున్సిపల్ కమిషనర్ పి. రామాంజులరెడ్డి, పంచాయతీరాజ్ డీఈ సుదర్శన్‌రెడ్డి, ఏఈ ప్రసాద్, దళిత ఐక్య వేదిక ప్రతినిధులు బట్టు రామచంద్రయ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్, మున్సిపల్ మాజీ చైర్మన్ జహంగీర్ పాల్గొన్నారు.

గురుకుల కళాశాలలో నేడు, రేపు స్పాట్ అడ్మిషన్లు

బీబీనగర్, సెప్టెంబర్ 4 : మండలంలోని రాఘవాపురంలోని సాంఘిక సంక్షేమ గురుకుల ఆర్మీ డిగ్రీ మహిళా కళాశాలలో గురు, శుక్రవారాల్లో స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిరూపమ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసి ఆసక్తి గల విద్యార్థులు సర్టిఫికెట్ల తో కళాశాలను సంప్రదించాలని సూచించారు. బీఎస్సీ ఎంపీసీ, ఎమ్మెస్సీ, బీజడ్సీ, ఎంజడ్సీ, బీకాం కంప్యూటర్స్, బీకామ్ జనరల్, బీఏ హెచ్ఈపీ కోర్సుల్లో 2024-25 విద్యా సంవత్సరంలో చేరడానికి ఎస్సీ, బీసీ-సీ/ఎస్సీ-సీ, ఎస్టీ, మైనార్టీ, ఓసీ కేటగిరీల విద్యార్థులు అర్హులని తెలిపారు. వివరాలకు 7995010687, 9493 9647 98లను సంప్రదించాలని సూచించారు.

వలిగొండ ఎస్ఐగా యుగేంధర్ బాధ్యతల స్వీకరణ

వలిగొండ, సెప్టెంబర్ 4 : వలిగొండ ఎస్ఐ వి.యుగేంధర్ బుధవారం బాధ్యతల ను స్వీకరించారు. ఇప్పటి వరకు పని చేస్తున్న మహేందర్‌లాల్ ఎల్ బీనగర్ ట్రాఫిక్‌కు బదిలీపై వెళ్లడంతో పోచారం ఐటీ కారిడార్‌లో ఎస్ఐగా పని చేస్తున్న వి.యుగేంధర్‌ను వలిగొండకు బదిలీపై వచ్చారు

అనారోగ్యంతో యువకుడి ఆత్మహత్య

రామన్నపేట, సెప్టెంబర్4: అనారోగ్యంతో యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాలప్రకారం ... చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామానికి చెందిన మంత్రి శ్రవణ్‌కుమార్ (28) మూడేండ్లుగా షుగర్ వ్యాధితో బాధపడుతున్నాడు. పలు దవాఖానాల్లో చికిత్స పొందాడు. జీవితంపై విరక్తి చెంది మంగళవారం సాయంత్రం కొమ్మాయిగూడెం డంపింగ్‌యార్డు సమీపంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటున్నాని కుటుంబసభ్యులకు ఫోన్ ద్వారా సమాచారం అందించాడు. అనంతరం కుటుంబసభ్యులు రామన్నపేట దవాఖానకు తీసుకెళ్లారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యంకోసం నార్కట్‌పల్లి కామినేని దవాఖానకు తీసుకెళ్లగా వైద్యులు పరిక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి సోదరుడు మంత్రి ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ఏఎస్ఐ సురేందర్ దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

'సమతుల ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం'

వలిగొండ, సెప్టెంబర్ 4: సమతుల ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని వర్కట్‌పల్లి పీహెచ్‌సీ వైద్యురాలు జ్యోతి అన్నారు. మండలంలోని నాగారం అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం తల్లులు, బాలింతలు, గర్భిణులతో ఆమె మాట్లాడారు. పోషకాహార లోపం రాకుండా చిన్నారులకు అందించే ఆహారాలపై తల్లులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సుకన్యరెడ్డి, పారిజాత,శిరీష, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

సూర్యాపేట నుంచి సూరారం మీదుగా ఎక్స్‌ప్రెస్ బస్సులు

నల్లగొండ సిటీ, సెప్టెబర్ 4 : సూర్యాపేట నుంచి సూరారం మీదుగా నల్లగొండకు ఆర్టీసీ బస్సులు నడుపనున్నట్లు ఆర్టీసీ రీజినల్ మేనేజర్ రాజశేఖర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి రోజూ సూర్యాపేట నుంచి నకిరేకల్, తాటికల్, సూరారం మీదుగా నల్లగొండకు సూర్యాపేట డిపోకు చెందిన నాలుగు ఎక్స్‌ప్రెస్‌లను ఉదయం 5.30 నుంచి రాత్రి 9 గంటల వరకు నడిపిస్తున్నామని, దాంతో పాటు నల్లగొండ డిపో నుంచి సూర్యాపేటకు ఉదయం 5.40 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ప్రతి గంటకు ఒక బస్సు చొప్పున నడిపిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

రేపు ఎంజీయూలో ఎన్ఎస్ఎస్ వలంటీర్ల ఎంపిక

రామగిరి, సెప్టెంబర్ 4: ఎన్ఎస్ఎస్ జాతీయ సమైక్యత శిబిరంలో పాల్గొనేందుకు ఎన్ఎస్ఎస్ వలంటీర్ల ఎంపికను ఈ నెల 6న నిర్వహిస్తున్నట్లు ఎంజీయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పి.మద్దిలేటి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటలకు యూనివర్సిటీలో జరిగే ఎంపికకు అర్హులైన వలంటీర్లు హాజరుకావాలని కోరారు. ఎంపికైన వారిని ఈ నెల 17 నుంచి 23 వరకు బెంగుళూర్‌లో నిర్వహించే శిబిరానికి పంపనున్నట్లు పేర్కొన్నారు.

'సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి'

పిలాయిపల్లిలో రికార్డులను పరిశీలిస్తున్న డాక్టర్ మనోహర్

భూదాన్ పోచంపల్లి , సెప్టెంబర్ 4 : సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఏడీపీ హెచ్ఓ డాక్టర్ మనోహర్ అన్నారు. మండలంలోని పిల్లాయిపల్లి, ముక్తాపూర్,శివారెడ్డి గూడెం, జలాల్‌పూర్, గ్రామాల్లోని ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలను బుధవారం ఆయన సందర్శించారు. ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలు సమీక్షించి పలు సూచనలు చేశారు. ఆరోగ్య కేంద్రాల్లో పలు రికార్డులను పరిశీలించారు. జ్వరాల సర్వే మండుల పంపిణీని ఆయన పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వైద్య సేవలు అందించాలని ఎప్పటికప్పుడు మం దుల నిల్వలు సరిచూసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ శ్రీవాణి, సీహెచ్ఓ పోతారెడ్డి, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తే చర్యలు

భువనగిరి ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ నరేందర్

ఆలేరులో దాబాలో తనిఖీ చేస్తున్న ఎక్సైజ్ అధికారులు

భువనగిరి అర్బన్, సెప్టెంబర్ 4 : అక్రమంగా మద్యం విక్రయించిన, నిల్వ ఉంచిన వారిపై చర్యలు తప్పవని భువనగిరి ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ పి.నరేందర్ అన్నారు. భువనగిరి మున్సిపాలిటి పరిధిలో గల దాబాలు, హైదరాబాద్ రోడ్డు వెంట ఉన్న దాబాలు, భువనగిరి పట్టణ పరిసర ప్రాంతాలలో విస్తృత తనిఖీలు, సోదాలు చేశారు. ఇద్దరు వ్యక్తులు, బహిరంగ ప్రాంతాల్లో మద్యాన్ని సేవిస్తున్న మరొక ఇద్దరిని అదుపులోకి తీసుకుని మొత్తం నలుగురు వ్యక్తులపై బుధవారం కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. అలాంటి వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకొంటామని తెలిపారు. తనిఖీల్లో డీటీఫ్ ఇన్‌స్పెక్టర్ రాధాకిషన్, ఎక్సైజ్ ఎస్ఐ గణేశ్ సిబ్బంది పాల్గొన్నారు.

బెల్ట్‌షాపులు, దాబాలపై ఎక్సైజ్ అధికారుల దాడులు

ఆలేరురూరల్ :ఆలేరు ఎక్సైజ్ పరిధిలోని రాజాపేట, తుర్కపల్లి, ఆలేరు మండలాల్లో గల దాబాలు, బెల్ట్ దుకాణాలపై బుధవారం ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. మొత్తం 20 కేసుల్లో 54లీటర్ల మద్యం, 32.5 లీటర్ల బీర్లను సీజ్ చేసి పలువురిపై కేసు నమోదు చేశామని ఎక్సైజ్ సీఐ టి. దీపిక తెలిపారు.

బెల్ట్ దుకాణాదారులకు బైండోవర్

చౌటుప్పల్ :మండలంలోని ముగ్గురు బెల్ట్ దుకాణాల నిర్వాహకులను తాసీల్దార్ హరి కృష్ణ ఎదుట బైండోవర్ చేసినట్లు సీఐ మన్మథ రావు తెలిపారు. చౌటుప్పల్‌కు చెందిన వంకాలయపాటి రామకృష్ణ, తంగడపల్లి గ్రామానికి చెందిన చేకూరి కావేరి, అంకిరెడ్డిగూడేనికి చెందిన వల్లందాసు వెంకటేశం మద్యం విక్రయిస్తూ పట్టుబడ్డారు. దాంతో వారిని బైండోవర్ చేశారు. బెల్టు దుకాణాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటానని సీఐ హెచ్చరించారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

లబ్ధిదారులకు చెక్కులను అందజేసిన నాయకులు

బీబీనగర్, సెప్టెంబర్ 4 : మండలంలోని పడమటి సోమారం గ్రామానికి చెందిన లబ్ధిదారులు బొమ్మగాని బాలమని, ఆ ల్వ బాల్‌రెడ్డి, బద్దం పెంటయ్యకు సీఎం సహాయనిధి నుంచి చెక్కులు మంజూరయ్యాయి గ్రామ నాయకులు బుధవారం లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు సందిగారి భస్వయ్య, బొమ్మగాని బస్వయ్య, శ్రీనివాస రావు, ఆల్వ వీరారెడ్డి, తంతంరపల్లి ప్రదీప్ పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ తుర్కపల్లి మండల కార్యవర్గం

ఎమ్మార్పీఎస్ మండల కమిటీని సన్మానిస్తున్న నాయకులు

తుర్కపల్లి, సెప్టెంబర్ 4: ఎమ్మార్పీఎస్ మండల కమిటీని ఆసం ఘం రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బుధవారం ఎన్నుకున్నారు. ఆసంఘం మండలాధ్యక్షుడిగా మోత్కుపల్లి రవి, అధికార ప్రతినిధిగా ఎం. విజయ్‌కుమార్, ఉపాధ్యక్షులు గా నగేశ్, భాను ప్రశాంత్, ప్రధానకార్యదర్శిగా మేకల కుమార్‌తో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఆసంఘం జిల్లా అధ్యక్షుడు బూషి మహేశ్, మండల గౌరవాధ్యక్షుడు మోత్కూపల్లి భిక్షపతి ఉన్నారు.

నాగార్జునసాగర్ క్రస్ట్ గేట్ల మూసీవేత

నందికొండ, సెప్టెంబర్ 4 : నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు శ్రీశైలం నుంచి ఇన్‌ఫ్లో తగ్గడంతో డ్యాం క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదలను అధికారులు బుధవారం నిలిపివేశారు. గత నెల 25న క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదలను ప్రారంభించిన అధికారులు బుధవారం మధ్యాహ్నం వరకు కొనసాగించారు. సాగర్ రిజర్వాయర్ పూర్తి స్థాయి నీటి మట్టం 590 అడుగులు కాగా ప్రస్తుతం 586.80 అడుగులు (304.2680 టీఎంసీల) ఉంది. కుడి కాల్వ ద్వారా 7,778 క్యూసెక్కులు, ప్రధాన జలవిద్యుత్ కేంద్ర ద్వారా 29,516, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1,800, వరద కాల్వ ద్వారా 600 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. రిజర్వా యర్‌కు 39,694 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా అదే స్థాయిలో అవుట్‌ఫ్లో కొనసాగుతున్నది.

మూసీ ఏడు గేట్ల ద్వారా నీటి విడుదల

కేతేపల్లి : మూసీ ప్రాజెక్టుకు బుధవారం 12,396.46 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతుండడంతో అధికారులు ఏడు క్రస్ట్‌గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ఉదయం 10 గంటల వరకు నాలుగు గేట్ల ద్వా రా నీటి విడుదలను కొనసాగించగా ఇన్‌ఫ్లో పెరగడంతో ఏడు గేట్లను నాలుగు అడుగుల మేర ఎత్తి 17,388 క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 645(4.46 టీఎంసీలు) అడుగులు కాగా ప్రస్తుతం 642.20 (3.74 టీఎంసీలు) అడుగులు ఉన్నట్లు అధికారులు తెలిపారు.

18.6 అడుగులకు చేరిన శాలిగౌరారం ప్రాజెక్టు

శాలిగౌరారం :మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో శాలిగౌరారం ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతాల నుంచి వరదనీరు వచ్చి చేరుతున్నది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 21 అడుగులు కాగా బుధవారం నాటికి 18.6 అడుగుల నీరు నిల్వ ఉన్నది. ప్రాజెక్టు ఆయకట్టుకు ప్రస్తుత్తం వానకాలం సాగుకు నీటిని విడుదల చేశారు.

మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పరామర్శ

కూనూరు నర్సింహ చిత్రపటంవద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట, సెప్టెంబర్ 4: మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ బీసీ సెల్ మండలాధ్యక్షుడు కూనూరు ముత్తయ్య తండ్రి కూనూరు నర్సింహ కొన్ని రోజుల క్రితం మృతి చెందాడు. బుధవారం జరిగిన దశదినకర్మలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరా మర్శించారు. నివాళులర్పించిన వారిలో మండల ప్రధానకార్యదర్శి పోశబోయిన మల్లేశం, గ్రామశాఖ అధ్యక్షుడు బం డ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు బందెల రాములు, అంబటి రవీందర్‌రెడ్డి, కన్నెబోయి న బలరాం, పున్న వెంకటేశం, ఆవుల శ్రీధర్ ఉన్నారు.

శివాలయంలో అదనపు గది నిర్మాణానికి విరాళం

బీబీనగర్ శివాలయ సేవాసమితి సభ్యులకు విరాళం అందజేసిన శ్రీనివాస్

బీబీనగర్, సెప్టెంబర్ 4 : మండల కేంద్రం లో గల శివాలయంలో అదనపు గది (స్టోర్ రూమ్) నిర్మాణం కోసం ఆర్యవైశ్య మహసభ జిల్లా అధ్యక్షుడు మల్లగారి శ్రీనివాస్ రూ.1,16,000 శివాలయ సేవాసమితి సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా శివాలయ సేవా సమితి సభ్యులు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో శివాలయ సేవ సమితి అధ్యక్షుడు శుక్లమ్ గురుస్వామి, కాసుల సత్యనారాయణ గౌడ్, ఉడుక రమేశ్ గురు స్వామి, కాసుల వెంకటేశ్ గౌడ్, కాసుల మహేశ్ గౌడ్, రాగిర్ శ్యామ్, మాజీ వార్డు సభ్యులు బెండ ప్రవీణ్ పాల్గొన్నారు.

అగ్రికల్చర్ డిప్లామాలో సంస్థాన్ విద్యార్థినికి గోల్డ్ మెడల్

నిఖితకు గోల్డ్ మెడల్ అందజేస్తున్న వైస్ చాన్స్‌లర్ బీజే రావు

సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 4 : మండలంలోని కోతులాపురం గ్రామానికి చెందిన కురిమిద్దె నిఖిత అగ్రికల్చర్ డిప్లామాలో ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించారు. హైదరా బాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం 10వ వార్షికోత్సవం పురస్కరించుకుని అడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో కేంద్రియ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ బీజే రావు, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ నిఖితకు ప్రశంసా పత్రంతో పాటు గోల్డ్ మెడల్‌ను అందజేసి సన్మానించారు. నిఖితకు తల్లిదండ్రులు ,గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

వర్షాలకు నీర్నెములలో కూలిన ఇంటి గోడలు

కూలిన ఇంటిని చూపిస్తున్న బాధితురాలు

రామన్నపేట, సెప్టెంబర్ 4 : నాలుగైదు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని నీర్నెముల గ్రామానికి చెందిన నోముల లింగయ్య ఇల్లు శిథిలావస్థలో ఉండి గోడలు కూలి పోయాయి. లింగయ్య వృద్ధాప్యంతో పాటు పక్షవాతంతో బాధ పడుతున్నాడు. భార్య కూలి పనికి వెళ్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తుంది. తన కుటుంబాన్ని ప్రభుత్వం, జిల్లామంత్రి, ఎమ్మెల్యే ఆదుకోని ఇంటినిర్మాణపనులకు సాయం చేయాలని ఆమె వేడుకుంటుంది.

నిత్యావసర ధరలు తగ్గించాలని రేపు ధర్నా

ఆలేరు రూరల్ : సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేశ్

ఆలేరురూరల్, సెప్టెంబర్ 4 : పెరిగిన నిత్యావసర వస్తువులు, డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలను తగ్గించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేశ్ డిమాండ్ చేశారు. ఆలేరులో బుధవారం నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఐ జాతీయ కమిటీ పిలుపు మేరకు శుక్రవారం కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య, నాయకులు నాగమణి, పూలమ్మ, బాలమణి తదితరులున్నారు.

● బొమ్మలరామారం : పెట్రో ధరలను తగ్గించాలని శుక్రవారం క